ప్రజాశక్తి

బుధవారం 2 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

సమన్వయంతో పనిచేయాలి

- 'బయోగ్యాస్ ప్లాంట్' శంకుస్థాపనను విజయవంతం చేయాలి
- కలెక్టర్ తమీమ్‌అన్సారియా
- నేడు పీసీపల్లిలో లోకేష్ పర్యటన

నారా లోకేష్

ప్రజాశక్తి-పీసీపల్లి

అధికారులంతా సమన్వయంతో పని చేయాలని, రిలయన్స్ సీబీజీ ప్లాంట్ శంకుస్థాపనను విజయవంతం చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మండలంలోని దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని ఆమె మంగళవారం ▶ 2లో

అనవసర విమర్శలు చేసేవారిని

ప్రజలు నిలదీయాలి

- సంపద సృష్టించి.. ఆ ఆదాయాన్ని పేదలకు ఖర్చు చేస్తా..
- పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం..
- సిఎం చంద్రబాబు
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని, వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో చిన్నగంజాం మండలం, కొత్త గొల్లపాలెం గ్రామంలో 'పేదల సేవలో పింఛన్ల పంపిణీ' కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు. సంపద సష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అని, రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే ▶ 2లో

సిఎం చంద్రబాబు వెంట ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పింఛను అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజావేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

పాస్టర్ ప్రవీణ్ మృతిపై

సమగ్ర విచారణ జరిపించండి..

- వాస్తవాలు నిగ్గు తేల్చాలి
- ఒంగోలులో పాస్టర్స్ జెఎసి భారీ ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖ సువార్తికుడు ప్రవీణ్ పగడాల మతిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా పాస్టర్స్ సంయుక్త కార్యాచరణ కమిటీ(జెఎసి) నాయకులు డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ప్రకాశం జిల్లా పాస్టర్స్ సంయుక్త కార్యాచరణ కమిటీ(జెఎసి) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కర్నూల్ రోడ్డు బైపాస్ రోడ్డు నుండి కలెక్టరేట్ వరకు క్రైస్తవులు నల్ల రిబ్బన్లు ధరించి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అన్ని చర్చిలకు సంబంధించి సంఘ కాపరులు, సంఘూస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆల్ డినామినేషన్ చర్చెస్ అధ్యక్ష కార్యదర్శులు పాస్టర్ భగవాన్ దాస్, పాస్టర్ ఐజక్, ఇతర మత సంఘ పెద్దలు మాట్లాడుతూ సువార్తికుడు పాస్టర్ ప్రవీణ్ పగడాలపై అసాంఘిక శక్తులు కావాలనే అసత్య కథనాలు చేస్తున్నాయని, మీడియాలో కూడా ఈ మృతిపై అసత్య కథనాలు ప్రసారం దురదష్టకరమన్నారు. శాంతియుతంగా ప్రార్థనలు చేసుకుంటూ సమాజం బాగుపడాలని కోరుకునే క్రైస్తవ లోకంపై ఈ విధమైన దాడులు చేయటం అన్యాయమన్నారు. ఆయన మతి ఒక మిస్టరీగా ఉందని, ప్రభుత్వం పోలీసులు పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ మతిపై సమగ్రమైన విచారణ జరిపించి నిజమైన దోషులను సమాజం ముందు నిలబెట్టాలని కోరారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసును ప్రకాశం జిల్లా పాస్టర్స్ జెఎసి నాయకులు కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ కాపరులు మన్నం సతీష్, ఎం సురేష్, నరేంద్ర, పి.విలియం కేరి, రెవరెండ్ డాక్టర్ కె. స్రామాట్ పాస్టర్ ,సామ్యూల్, పాస్టర్ కపాకర్, బిషప్ బి.శాంసన్, నరేంద్ర, శేఖర్ బాబు, ఒంగోలు మండలం, కొత్తపట్నం మండలాల సంఘ కాపరులు. క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్దతు తెలిపిన కెవిపిఎస్ నాయకులు

నిజాలు నిగ్గు తేల్చాలి: కెవిపిఎస్

ఒంగోలు సిటీ: క్రైస్తవ మత బోధకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మతిపై నిజాలు నిగ్గు తేల్చాలని, అవసరమైతే రిటైర్డ్ జడ్జిచే విచారణ జరిపించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు ప్రవీణ్ హత్యపై ఒంగోలు పాస్టర్స్ అసోసియేషన్ చేపట్టిన ర్యాలీకి ▶ 3లో

మార్కాపురంలో నాటు బాంబుల కలకలం

▶ మెయిన్ 5లో

పేదరికం లేని సమాజమే లక్ష్యం

మంత్రి స్వామి

▶ 5లో

పింఛన్ నగదు

రూ.18 లక్షలు మాయం

- పెన్షన్ కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్

పింఛన్ డబ్బు కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని కేతగుడిపి పంచాయతీలో పింఛన్లకు సంబంధించిన నగదు మాయమైంది. దీంతో గ్రామానికి చెందిన వద్ధులు, వికలాంగులు పెన్షన్ల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. కేతగుడిపి సచివాలయానికి సంబంధించిన వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లిక రూ.18 లక్షలు మార్కాపురం స్టేట్ బ్యాంకులో శనివారం డ్రా చేసింది. డ్రా చేసిన నిధులను బ్యాగులో పెట్టుకొని తన ఇంటికి వెళ్లే సమయంలో ఆటోలో మిస్సయినట్లు మార్కాపురం పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసింది. కేతగుడిపిలో మంగళవారం ఉదయం నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేయవలసి ఉండగా, పెన్షన్లను పంపిణీ చేయలేదు. కేతగుడిపిలో పెన్షన్లు ▶ 3లో

అనవసర విమర్శలు చేసేవారిని

ప్రజలు నిలదీయాలి..

(మొదటిపేజీ తరువాయి)

కారణమని అన్నారు.

43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీనవర్గాలేనని చెప్పారు. బెదిరించినా, భయపడకుండా ఎదురొడ్డి పోరాడారని పేర్కొన్నారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశామని, రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారని చెప్పారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిందన్నారు. ఓ వైపు సంక్షేమం, అభివద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలని, సంపద సష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ.33,100 కోట్లు వ్యయం చేస్తున్నామని, ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నామన్నారు. త్వరలో మండలాల స్థాయిలో అన్నా క్యాంటీన్లు పెడతామన్నారు. దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఏడాదికి మూడు ఇస్తున్నామన్నారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు వేస్తామన్నారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఈ నెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పేదరికం లేని సమాజమే తన ఆశయమని, సంపద కొందరికే పరిమితం కాకూడదని చెప్పారు. ఈ లక్ష్య సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమం రూపొందించామన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసుకునేందుకు మందుకు రావడం అభినందనీయమన్నారు

స్టాల్స్ సందర్శన

'పేదల సేవలో పింఛన్ల పంపిణీ' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు సెర్ప్ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారుల జీవన స్థితిగతులపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడికల్ వికలాంగత్వం గల కోనంకి గ్రామానికి చెందిన తాళ్లూరి జకరయ్య, నాగులపాలెం, ఉప్పుటూరు గ్రామం, పర్చూరు మండలానికి చెందిన మోహన్‌రావులకు అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అందజేసిన స్కూటీలను ముఖ్యమంత్రి అందజేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె వెంకటమురళి, ఎంపీ తేనేటి కష్ణప్రసాద్, పర్చూరు, చీరాల, బాపట్ల శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, మద్దులూరి మాలకొండయ్య, వేగేసిన నరేంద్రవర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజేష్‌బాబు, ఎస్పి తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించారు. ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ఈ నెల రెండున రాష్ట్ర మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ సభా వేదిక వద్ద జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో, సభావేదిక బ్యారికేడింగ్, వివిపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వస్తున్న వివిఐపిలకు, విఐపిలకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత హెలీప్యాడ్, బ్యారికేడింగ్, పార్కింగ్, సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు తదితర ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. హెలికాప్టర్ ట్రైయిల్ రన్ వేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో కేవర్ధన్‌రెడ్డి, డ్వామా పీడీ జోసెఫ్, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపనకు హాజరు కాని అనంత్ అంబానీ

ఒంగోలు కలెక్టరేట్ : పిసిపల్లి మండలం దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సిబిజి (కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ హాజరు కావటం లేదు. వ్యక్తిగత కారణాలతో అనంత్ అంబానీ ఈ కార్యక్రమానికి గైర్హాజరవుతన్నారు. అనంత్ అంబానీ పుట్టిన రోజు ఏప్రిల్ 10 కావటంతో గుజరాత్ జామ్ నగర్ నుంచి మధుర వరకు ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే భూమి పూజ కార్యక్రమానికి ఆయన హాజరు కావటం లేదు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం: 147/2022
ఇన్
ఓ.ఎస్. నెం: 397/2019

మారంరెడ్డి చెంచిరెడ్డి ...... డి.హెచ్.ఆర్
వర్సెస్
1) పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (చనిపోయినందున ఇతరులు)
2) పోతిరెడ్డి అంకాళమ్మ మరియు ఇతరులు .... జె.డి.ఆర్స్

టు,
ఆర్-4.
పోతిరెడ్డి అంజమ్మ,
తండ్రి: లేట్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
వయసు: 25 సం॥, హిందూ, నివాసం:
పుచ్చకాయలపల్లి గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని డిహెచ్‌ఆర్ నీకు చెందిన ఆస్తిని వేలం వేయించి డిక్రీ బాకీ వసూలు చేయు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా సదరు ఇ.పి. నందు మీకు ఆర్డర్ 21 రూల్ 54 నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ మీరు సమన్లు తీసుకొనక తిప్పి పంపుట వలన శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 22-04-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయముగా గానీ, మీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 22-04-2025
మార్కాపురం **మధిరె శ్రీరామిరెడ్డి**
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం: 131/2023
ఇన్
ఓ.ఎస్. నెం: 399/2019

పోతిరెడ్డి రామనారాయణరెడ్డి ...... డి.హెచ్.ఆర్
వర్సెస్
1) పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (చనిపోయినందున ఇతరులు)
2) పోతిరెడ్డి అంకాళమ్మ మరియు ఇతరులు ... జె.డి.ఆర్స్

టు,
ఆర్-4.
పోతిరెడ్డి అంజమ్మ, తండ్రి: లేట్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వయసు: 25 సం॥, హిందూ, నివాసం: పుచ్చకాయలపల్లి గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని డిహెచ్‌ఆర్ నీకు చెందిన ఆస్తిని వేలం వేయించి డిక్రీ బాకీ వసూలు చేయు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా సదరు ఇ.పి. నందు మీకు ఆర్డర్ 21 రూల్ 54 నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ మీరు సమన్లు తీసుకొనక తిప్పి పంపుట వలన శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 25-04-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయముగా గానీ, మీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-04-2025
మార్కాపురం **మధిరె శ్రీరామిరెడ్డి**
అడ్వకేట్, మార్కాపురం.

CHANGE OF SURNAME

I, POTHINENI SRILAKSHMI w/o.POTHINENI KRISHNARAO
Residing at Kattubadipalem Village, Kondapi Mandal, Prakasam District-523271, Andhra Pradesh.
In my passport surname spelling mentioned wrongly as **POTINENI** instead of **POTHINENI** and also in my passport my husband surname spelling mentioned wrongly as **POTINENI** insted of **POTHINENI** Hence after my name is know as **POTHINENI SRILAKSHMI** and also my Husband name is **POTHINENI KRISHNA RAO**

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
EP No : 47/2023
OS No : 240/2018

సయ్యద్ మహబూబ్ బాషా .... డి.హెచ్.ఆర్
మరియు
బోమ్మిరెడ్డి సుధాకరరెడ్డి .... జె.డి.ఆర్

To
బొమ్మిరెడ్డి సుధాకరరెడ్డి
తండ్రి లేటు వెంకటసుబ్బారెడ్డి,
బివిఎల్ నారాయణ హాస్పిటల్ పడమర వైపున,
సంతపేట, ఒంగోలు.

అను మీకు పైకోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నను మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాయిదా తేది 15-04-2025న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఉడుతా రవికుమార్
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
ఒంగోలు

దస్తావేజులు పోయినవి.

బాపట్ల జిల్లా, బాపట్ల మండలం, కొండభొట్లవారిపాలెం గ్రామ కాపురస్తుడు లేటు ఆమంచి పున్నయ్య గారి కుమారుడు ఆమంచి లక్ష్మీ ప్రసాద్ అనే నేను మా ఇంటి తాలూకా ఒరిజనల్ దస్తావేజు నెం. 1079/1951 (లింకు డాక్యుమెంట్) జిరాక్స్ నిమిత్తం నందిరాజుతోట గ్రామానికి ద్విచక్ర వాహనంపైవెళ్ళుతుండగా మార్గమధ్యంలో పోయినవి. సదరు దస్తావేజులు దొరికిన వారు నా మొబైల్ నెం. 9849191088 కు తెలియచేయగలరు.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 160/2024

Between:-
బెల్లం క్రిష్ణ మూర్తి ....వాది
V/s
కరి మనోజ్ కుమార్ ....ప్రతివాది

To
కరి మనోజ్ కుమార్ S/o ఆంజనేయులు
R/o గంగవరం (పర్చూరు DMC)

పై నెంబరు దావాలోని వాది మీపై ప్రోనోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీహాజరు నిమిత్తం ది. 23-04-2025 నకు వాయిదా అయి ఉన్నది,కావున పైన ఉదహరించిన మీరు పైకోర్టు నందు ది:- 23-04-2025 ఉదయం గం. 10:30 ని.ల.కు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా :ది 23-04-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
వాది తరుపు న్యాయవాది
పర్చూరు
Cell : 94406 38201

దావా సమను
(C.P.C. Order 5 Rule 1 & 5)
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. N.o. 294/2023

Syndicate Bank now merged in CANARA BANK, Markapur Branch, Rep. by its Chief Manager .... Plaintiff
Vs
Batchu Uma Maheswari and another .... Defendants
To,
D1): Batchu Uma Maheswari, W/o Mallikarjuna Rao, aged about 48 years, hindu
D2): Mallikarjuna Rao, aged about 55 years, hindu
Both D1 and D2 are Residents of C.N.T. Road, Near Satyanarayana Swamy temple, Markapur town and Mandal, Prakasam Dt.

పై నెంబరు దావాలోని, వాది/బ్యాంకు దావా పరిహారం నిమిత్తం అనగా మీలో 1వ వార్దు వాది/బ్యాంకు నందు 23-09-2008వ తేదీన హెూటల్ బిజినెస్ నిమిత్తం రూ. 50వేలు లోన్ తీసుకొని, అందుకు గానూ 2వ వారు గ్యారంటర్‌గా ఉండి లోన్ బాకీ తీర్చనందున వాది/బ్యాంకు వారు మీ పైన పై కోర్టులో పై నెంబరున దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి మీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 02-05-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 02-05-2025

కె.అచ్చిరెడ్డి,
అడ్వకేట్, మార్కాపురం.

దావా సమను
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. N.o. 592/2022

Syndicate Bank now merged in CANARA BANK, Markapur Branch, Rep. by its Chief Manager ..... Plaintiff
Vs
Masunuri Siva Krishna and another .... Defendants
To,
D1): Masunuri Siva Krishna S/o Yelamanda Koti Lingam, aged about 39 years, hindu
D2): Masunuri Yelamanda Koti Lingam, S/o Koteswaraiah, aged about 55 years, hindu, Both are Residents of D,N.o. 7-662-G-31-B, Srinivaa Hall, Back side, Markapur town and Mandal, Prakasam Dt.

పై నెంబరు దావాలోని, దావా పరిహారం నిమిత్తం అనగా 11-02-2016వ తేదీన వాది/బ్యాంకు వద్ద మీరు రూ. 3,00,000/-లు పర్సనల్ లోన్ తీసుకుని 60వాయిదా పద్ధతిలో, ప్రతి వాయిదాకి రూ.7,051/-లు చెల్లించేలాగున మీరు వాది/బ్యాంకు పేర జనరల్ అగ్రిమెంట్ మరియు గ్యారంటీ అగ్రిమెంట్ వ్రాసియిచ్చియున్నారు. తదుపరి వాది/బ్యాంకుకి లోన్ బాకీ చెల్లించనందున మీ పైన వాది/బ్యాంకు పై కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి మీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 11-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 11-04-2025

కె.అచ్చిరెడ్డి,
అడ్వకేట్, మార్కాపురం.

దావా సమను
(C.P.C. Order 5 Rule 1 & 5)
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No. 331/2023

Syndicate Bank now merged in CANARA BANK, Kaluzuvvalapadu Branch, Rep.by its Branch Manager .... Plaintiff
Vs
SRI LAKSHMI YOUTH FASHIONS Prop. Of Vanukuri Ravindra Reddy and others .... Defendants To
D1) :- SRI LAKSHMI YOUTH FASHIONS Prop. Of Vanukuri Ravindra Reddy, S/o.Chinna Kasi Reddy, aged about 37 years, Hindu, Business, Resident of D.No.4-241, Rajaji Street, Markapur Town and Mandal, Prakasam District.
D2) :-Shaik Abdul Kalam, S/o.Usman, aged about 40 years, Muslim, Private Employee, Resident of Mahammad Nagar, D.No.1-203-E-42, behind Power Office, Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని, వాది/బ్యాంకు దావా పరిహారం నిమిత్తం, అనగా 1వ ప్రతివాది వాది/బ్యాంకు నందు తీసుకున్న వ్యాపార రుణం తీర్చనందున, సదరు 1వ ప్రతివాది వ్యాపారం రుణంనకు మీరు హామీదారుడిగా ఉండి వాది/బ్యాంకు పేర మీరు అగ్రిమెంట్ వ్రాయించి ఉన్నందున, పై కోర్టులో, పై నెంబరున వాది/బ్యాంకు మీ పైన దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 11-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా లేదా అడ్వకేట్ గారి ద్వారా హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 11-04-2025

కె.అచ్చిరెడ్డి,
అడ్వకేట్, మార్కాపురం.

అవార్డు అందుకుంటున్న స్పందన

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సహస్ర పాఠశాల విద్యార్థి

ప్రజాశక్తి-టంగుటూరు

సహస్ర పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి యాళ్ళ స్పందన 118 కెమిస్ట్రీ ఎలిమెంట్స్‌ను రికార్డ్ స్థాయిలో 35 సెకండ్లలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించింది. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభకు సానపడుతూ అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న సహస్ర స్కూల్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర స్కూల్ డైరెక్టర్ గుమ్మళ్ళ శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ త్రిసంధ్య, స్కూల్ కోఆర్డినేటర్స్ బ్రహ్మయ్య, సునీత, విష్ణు, తిరుపాలు జరుగుమల్లి ఎంపీడీవో ఎంవీ రమణమూర్తి, జరుగుమల్లి టీడీపీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, కామేపల్లి మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, పలువురు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీల్‌చైర్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేయనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ప్రెసిడెంట్, సెక్రటరీలు షేక్ కాలేషావలి, బత్తుల వీరనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ ప్రాజెక్ట్స్ వారి సహకారంతో, రోటరీ క్లబ్ పిడుగురాళ్ల లైవ్ సిటీ రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ వీల్ చైర్స్‌ను పంపిణీ చేస్తున్నట్టు కాలేషా వలీ, వీరనారాయణ తెలిపారు. కూర్చోలేక, నిలబడలేని వారికి కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అప్లికేషన్‌తో పాటు ఆధార్ కార్డు, ఏదైనా ధ్రువపత్రం, వికలాంగుల సర్టిఫికెట్ జత చేసి తొమ్మిది వందల రూపాయలు క్లబ్బుకు అందజేయాలన్నారు. అర్హులైన వారు ఈ నెల ఏడో తేదీలోపు తమ అప్లికేషన్‌లను బత్తుల వీరనారాయణ, సెక్రటరీ రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరుకు అందజేయాలని, వివరాలకు 9704742633 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పాస్టర్స్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించండి

(మొదటిపేజీ తరువాయి)

కెవిపిఎస్ మద్దతు ప్రకటించింది. ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో టెక్నాలజీ, సైన్స్‌తో పొరుగు దేశాలు ముందుకు వెళుతుంటే ఈ దేశంలో మాత్రం మతోన్మాదం పెంచిపోషించే చర్యలకు ప్రభుత్వమే ఒడిగడుతుందని విమర్శించారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రవీణ్ పగడాల మరణం వెనక ఉన్న వారిపైన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దష్టి పెట్టి వారిపై తగిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళిత క్రిస్టియన్లపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రవీణ్ మతిపై రిటైర్డ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, హత్యకి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

పింఛన్ నగదు రూ.18 లక్షలు మాయం

(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ చేయడం లేదని జిల్లా అధికారులు ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్‌ను ఫోన్‌లో ప్రశ్నించారు. ఎంపీడీవో వెల్ఫేర్ అసిస్టెంట్‌కు ఫోన్ చేయగా నగదు పోయినట్లు సమాధానం ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వెల్ఫేర్ అసిస్టెంట్ మార్కాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాముల బెడదను నివారించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్యాడిసన్ పేటలో నేతల పర్యటన

గంగయ్యకు అర్జీ అందజేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-బాపట్ల

పట్టణంలోని ప్యాడిసన్ పేటలో వినియోగంలో లేని రిచ్ హాస్టల్‌లో పాములు చేరి ఆ ప్రాంత ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయని తక్షణమే పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి ప్యాడిసన్ పేటలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గంగయ్య మాట్లాడుతూ ప్రధానంగా ప్యాడిసన్ పేటలో పాడుబడి ఉన్న రిచ్ హాస్టల్లో పాములు స్థావరంగా ఏర్పాటు చేసుకొని రెయిన్బో పాములు అక్కడ వీధుల్లో సంచరించడంతో ప్రజలు భయపడుతున్నారన్నారు. వేసవి కావడంతో త్రాగునీటికి ఇక్కడ మరింత కటకట ఏర్పడిందన్నారు. దీనిపై ప్రజల నుండి అర్జీలు సేకరించామన్నారు. రిచ్ హాస్టల్‌తో ఉన్న సమస్యను మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డికి వివరించామన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండయ్య, శరత్, సుభాషిణి పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

ప్రజాశక్తి-పీసీపల్లి

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

పిసిపల్లి మండలంలోని దివాకరపల్లె వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి నేడు మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు అనంత్ అంబానీ తదితరులు వస్తున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ మరియు జిల్లా పోలీసు అధికారులు పరిశీలించారు. ఆనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు తెలియచేశారు.

హెలిప్యాడ్ ప్రదేశం, సభాస్థలంలో వేదిక, బ్యారికేడింగ్, విఐపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో వేదిక, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్ నుంచి వేదిక వరకు ఉన్న రూట్‌ను, స్టాల్స్ ప్రదేశమును క్షుణ్ణంగా పరిశీలించి, మంత్రి గారి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా మరియు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశంలో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూమి పూజ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్ఐ కోటయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

పారదర్శకంగా జీవనోపాధుల ప్రణాళిక

ప్రజాశక్తి-కొండపి

శిక్షణ పొందిన విఓఏలతో ఏపీఎం గోపీనాథ్

స్వయం సహాయక సంఘ సభ్యులకు వార్షిక జీవనోపాధుల ఆర్థిక ప్రణాళికలు తయారు చేయాలని ఏపీఎం బి.గోపీనాథ్ అన్నారు. సోమవారం స్థానిక డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో కొండపి, పెద్దకండ్లగుంట, జాల్లపాలెం, కట్టవారిపాలెం పెరిదేపి, మిట్టపాలెం పంచాయతీలోని ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం గోపీనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఆదేశాల మేరకు వారికి కేటాయించిన డ్వాక్రా గ్రూపు సభ్యురాలు నుంచి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని అన్నారు. సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జీవనోపాధికి అవసరమయ్యే ఖర్చులన్నీ ఒక అంచనా రూపంలో తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రతినెల వివోఏలు వారి పరిధిలో ఉన్న గ్రూపులకు నిర్వహించే సమావేశంలో జియో ఫెన్సింగ్ చేయాలని గ్రూపు సభ్యుల ముఖాలను గుర్తించి హాజరు తీసుకోవాలని సూచించారు. సీసీలు వారి పరిధిలో గ్రామాల వారీగా క్వాలిటీ సమాచారం సేకరణ జరిగే విధంగా మానిటరింగ్ చేస్తూ పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీలు డి.మల్లికార్జున, సిహెచ్. గోవిందమ్మ, కె.రామానుజులు, కే.రమణమ్మ, అకౌంటెంట్ కోటేశ్వరమ్మ, విఓఏలు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

'స్విచ్ గేర్ అండ్ ప్రొటెక్షన్'పై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు "స్విచ్ గేర్ అండ్ ప్రొటెక్షన్" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండూరి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ త్రిపుల్ ఈ విద్యార్థులకు ప్రొటెక్షన్ సిస్టమ్ మీద అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి మాట్లాడుతూ కోర్ రంగంలో ఉద్యోగాలను ఎంచుకునే ప్రతి విద్యార్థి కోర్ రంగం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్, త్రిపుల్ ఈ విభాగాధిపతి కన్వీనర్ బి.నాగరాజు, మరియు కో-ఆర్టినేటర్ మోడెం మల్లిఖార్జున, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సముద్రంలో అలల తాకిడికి ..

యువకుడు మృతి

మరొకరిని రక్షించిన మెరైన్ పోలీసులు

ప్రజాశక్తి-చీరాల

వంశీ మృతదేహం

స్నేహితులతో సరదాగా సేద తీరేందుకు సముద్ర స్నానాలకు విడివిడిగా వచ్చిన ఇరువురు యువకులు అలల తాకిడికి గురై ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడు గల్లంతైన సంఘటన వేటపాలెం మండలం రామాపురం సముద్ర తీరంలో మంగళవారం సాయంత్రం జరిగింది. మెరైన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పర్చూరు మండలం నెప్రూ కాలనీకి చెందిన చుక్క వంశీ (25) తన స్నేహితులతో రామాపురం తీరంలో సముద్ర స్నానం చేస్తుండగా అలల తాకిడికి కొట్టుకుపోయాడు. మెరైన్ పోలీసుల సాయంతో ఒడ్డుకు తీసుకువచ్చి వంశీని హుటాహుటిన చీరాల ఏరాయా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై ఈపురుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా అదే ప్రాంతంలో పల్నాడు జిల్లా పసుమర్రు గ్రామానికి చెందిన 43 మంది యువకులు సముద్ర స్నానం చేసేందుకు రామాపురం తీరానికి వచ్చారు. వీరందరూ సముద్రంలో స్నానాలు చేస్తుండగా అలల తాకిడి పెరగడంతో ఎస్‌కె రహమతుల్లా గల్లంతయ్యాడు. తోటి స్నేహితులు సమాచారంతో మెరైన్ పోలీసులు లైఫ్ జాకెట్, ట్యూబ్‌ల సాయంతో రహమతుల్లాను కాపాడారు. బాధితుడిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. రహమతుల్లా స్నేహితులు మెరైన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిసినట్లు యంపిఈవో రామారావు తెలిపారు. కొండపి మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 539 మంది ఉండగా అందులో మొదటి ఏడు పరీక్షలకు ఏడుగురు గైర్హాజరు అయ్యారని, చివరి రెండు పరీక్షలకు 8 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. పరీక్షలు ముగియటంతో విద్యార్థులు ఉత్సాహంతో కేరింతలు కొట్టుకుంటూ ఇంటి వెళ్లారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం కిలో అత్యధిక ధర రూ.281 పలికిందని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. వేలం కేంద్రానికి కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతులు 473 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 401 బేళ్ల కొనుగోలు చేయగా 72 బేళ్లు వివిధ కారణాల చేత వ్యాపారులు తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.281, అత్యల్ప ధర రూ.240, సరాసరి ధర రూ.266.56 పలికింది.

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ.268.68 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. చోడవరం, ముప్పవరం గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 388 బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. వేలంలో 339 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 49 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ఠ ధర కేజీ రూ.250గా నమోదయింది. వేలంలో 12 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన వేలాన్ని పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య పరిశీలించారు.

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో మంగళవారం ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాకి ఎంపీడీఓ డి.జయమణి, ప్రకాశం జిల్లా టిడిపి న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు, పంచాయతీ కార్యదర్శి రామారావు, చిగురుపాటి శేషగిరి, బూత్ కన్వీనర్ రవి వర్మ, కనిగిరి వెంకటేశ్వర్లు, చల్ల శ్రీనివాసరావు, దక్షిణం శ్రీను, కంకణాల శ్రీను, శీలం సుబ్రహ్మణ్యం, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీపి తనిఖీ చేస్తున్న చైర్మన్ గఫార్

రేషన్ వాహనం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కనిగిరి

రేషన్ బియ్యాన్ని పేదలకు దక్కనీయకుండా ఆక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. పట్టణంలోని దేవాంగ నగర్ నందు ఇంటికి పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం వాహన్నాని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేదల వద్దకు ప్రభుత్వ సేవలు చేర్చాలనే సంకల్పంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే సచివాలయ వ్యవస్థతో పాటు ఇంటింటికీ పింఛన్లు, ఇంటింటికి రేషన్ పంపిణీని చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం రేషన్ వాహనాలను తొలగించి డీలర్స్ ఇస్తే మళ్లీ తాము ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు గుర్తించి యధావిధిగా రేషన్ ఇంటింటికి పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎండియు ఆపరేటర్ నాగరాజు పాల్గొన్నారు.

దద్దాలను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ ధనుంజయ్

'వైసీపీ జెండా ఎగరేద్దాం'

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని నేలటూరి గొల్లపల్లిలో శ్రీ గంగ భవాని కోటేశ్వర దేవస్థానంలో కాటమరాజు తిరునాళ్ల మహోత్సవంలో వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై మాట్లాడారు. వైసిపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో నాడు సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి గడపగడపకు చేరాయని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇస్తామని బూటకపు హామీలు ఇచ్చి గద్దినెక్కిన తర్వాత మర్చిపోయిందని అన్నారు. తొమ్మిది నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుందని అన్నారు. 2029లో తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. కనిగిరిలో వైసీపీ జెండా ఎగురవేసి జగనన్నకు కానుక ఇద్దామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, పల్నాటి భాస్కరరెడ్డి, వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్ పాల్గొన్నారు.

మంత్రిని సత్కరిస్తున్న డాక్టర్ స్వర్ణ గీత

మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా గీత

ప్రజాశక్తి - పొదిలి

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలుగా పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్, రాష్ట్ర మాజీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి సత్య ప్రసాద్‌ను సత్కరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం పలువురు పొదిలికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలని ధర్నా

ప్రజాశక్తి - పొదిలి

ఆప్కాస్ రద్దు చేసి పంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ పంచాయితీ కార్యాలయం వద్ద కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6న జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. జిఒ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు జిఒ రూపంలో ఇవ్వాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు జిఒ 36 అమలు చేసి రూ.21వేలు వేతనం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కమిటీ కార్యదర్శి బి కోటేశ్వరరావు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్‌లో ఉన్న పొరుగు సేవల కార్మికులు

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న కార్మికులు

అందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని అన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ వస్తుందని, ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దార్ల సుబ్బయ్య, కార్యదర్శి బి కోటేశ్వరరావు, ట్రెజరీ గాలిముట్టి నాగేశ్వరరావు, కెవి నరసింహం, కుమార్, కళ్యాణ్, రాజయ్య, కోటేశ్వరమ్మ, నాగేంద్రం, రామయ్య, జార్జి, బ్రహ్మయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ అంజమ్మ, హజరతమ్మ పాల్గొన్నారు.

కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కనిగిరి

పేద, బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల కష్టాలు తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు పెన్షన్లు ఒక ప్రధాన సంక్షేమ పథకమని చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 7వ సచివాలయం కాశిరెడ్డి కాలనీలో సచివాలయ ఉద్యోగులతో కలసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చి 9 నెలలు కావస్తున్నప్పటికీ ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయలేదని అన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్లు మంజూరుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. డయాలసిస్

పింఛన్ నగదును పంపిణీ చేస్తున్న చైర్మన్ గఫార్

పెన్షన్ దారులకు అర్హత ప్రామాణికత విచారించి అర్హత కలిగిన వారికి వెంటనే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సునీల్ కుమార్, మనోహర్, పద్మ, లక్ష్మి, భూదేవి, షంషీర్, స్థానిక నాయకులు అంజయ్య, శ్రీను, మురళి పాల్గొన్నారు.

శీలంవారిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి- సిఎస్ పురం రూరల్

గత 22ఏళ్లుగా క్రమం తప్పకుండా క్రీడా పోటీలు నిర్వహిస్తున్న శీలంవారిపల్లి యూత్ ఫోర్స్ అభినందనీయులని కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్బి బుజ్జి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో శీలంవారిపల్లి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 22వ ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. క్రీడా పోటీలు యువకుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల స్థాయిలో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో 24 జట్లు పాల్గొంటుండగా తొలిరోజు అయ్యలూరివారిపల్లి, కదిరి బాబురావు కళాశాల జట్లు పోటీ పడ్డారు. వీరిలో అయ్యలూరివారిపల్లి జట్టు విజయం సాధించింది. శీలంవారిపల్లి యూత్ ఫోర్స్‌కు చెందిన గోపి, విజయ్ అంపైర్లుగా వ్యవహరించారు. రావూరి రత్నం జ్ఞాపకార్థం ఆయన

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న సర్పంచ్ ఖాదర్బీ బుజ్జి

కుమారుడు రావూరి కిరణ్ సహకారంతో క్రీడాకారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, కెబిఆర్ కళాశాల డీన్ వీరన్న గౌడ్, కదిరి రత్నం, కొట్టే శ్రీనివాసులు, సన్నపురెడ్డి రామకృష్ణ, షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - సీఎస్ పురం రూరల్

పిసిపల్లె మండలంలోని దివాకరపురంలో బయోగ్యాస్ ప్లాంటుకు భూమి పూజ చేసేందుకు మంత్రి లోకేష్ విచ్చేస్తున్నారని, ఆయన పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కోరారు. కార్యక్రమంలో షీప్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, ఎన్‌సి మాలకొండయ్య, గుంటిమడుగు శ్రీనివాస వర్మ, బొబ్బూరి రమేష్, ఎ రామకృష్ణంరాజు, కె వెంకటకొండయ్య, చావా శేఖర్, కె తిరపతయ్య, కొత్త బాబు, కె ప్రసాద్, పెద్దన్న పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : మంత్రి, యువగళం విజయసారథి లోకేష్ సహకారం, కృషితో శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రిలయన్స్ సంస్థ పిసిపల్లి మండలం దివాకరపురంలో నిర్మించనున్న బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్ కోరారు

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

వ్యవసాయ పొలం కలిగిన రైతులందరూ రైతు సేవా కేంద్రం వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ బి సంపత్ కుమార్ తెలిపారు. మండలంలోని పెద్ద గోగులపల్లిలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను ఆయన మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో విఎఎ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి -సిఎస్ పురంరూరల్

మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత, కెజిబివి, రెండు ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 348 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిఎస్ పురం జెడ్పిహెచ్ఎస్, బెల్లంకొండ డిగ్రీ కళాశాల్లో 2పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. చివరి రోజు సోషల్ పరీక్షను చీమకుర్తి మండలం జీవిపాలెం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కాంతారావు, వెలిగండ్ల ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి, చీమకుర్తి డిప్యూటీ తహశీల్దారు అరుణ కుమారి, అధికారులుగా పరీక్షలను తనిఖీ చేశారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

మండలాన్ని తీవ్రమైన కరువు మండలాల జాబితాలో చేర్చాలని సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలో పామూరు, సిఎస్‌పురం, వెలిగండ్ల మండలాలను జిల్లాలో కరువు మండలాల జాబితాలో చేర్చడంతో పాటు తీవ్రమైన కరువుగా వెలిగండ్ల మండలాన్ని చేర్చారని, ఈ మూడు మండలాల కంటే అత్యంత తీవ్రమైన కరువు, వలసలు, ఉపాధి రహిత పరిస్థితులు ఉన్నాయన్నారు. రోజువారి వాటర్ ప్లాంట్ ద్వారా బబుల్ నీళ్ల కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మండలంలో ఏ ఒక్క చెరువు నీరు నిండిన పరిస్థితి లేదని అన్నారు. బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తుంటే అవి కూడా నామమాత్రంగానే కొనసాగు తున్నాయని అన్నారు.

మాట్లాడుతున్న పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి

పెన్షన్ నిబంధనల సవరణ సరికాదు

ప్రజాశక్తి - కనిగిరి

ఈ ఏడాది మార్చి 25న కేంద్ర ప్రభుత్వం ఉభయసభల్లో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రమాదకరమని, దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు టి పెద్దిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్ఎంవిఎల్ నరసింహారావు, కోశాధికారి ముక్కు వెంకటరెడ్డి, నాయకులు నాగభూషణం, మీగడ వేంకటేశ్వరరెడ్డి కోరారు. పట్టణంలోని దేవకి ప్లాజాలోని పెన్షనర్ల సంఘం భవనంలో టి పెద్దిరెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వి మాలకొండారెడ్డి, ప్రసాదరెడ్డి, చెన్నయ్య, గౌస్ మొహిద్దీన్, ప్రభాకరరెడ్డి, యర్రారెడ్డి, కె కృష్ణమూర్తి, కరిముల్ల పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మహిళలు

స్థానికులకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి - పీసీపల్లి

మండలంలోని దివాకరపురంలో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంట్ పనుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దివాకరపల్లి ప్రజలు కలెక్టర్ తమీమ్ అన్సారీయాకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలోని అన్ని గ్రామాల్లో నైపుణ్యం కలిగిన, చదువుకున్న యువత ఉన్నారని, స్థానికంగా ఉపాధి లేక పొరుగు ప్రాంతాలకు వలస వెళ్లారని తెలిపారు. కూలి పనుల కోసం, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని తెలిపారు. తమ గ్రామంలో బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయటం పట్ల అభినందనలు తెలిపారు. బయోగ్యాస్ ప్లాంట్ పనుల్లో తమకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ రమాదేవి, కాకర్ల మాలకొండయ్య, కోటయ్య, మౌనిక, మాధవి, కొండలరావు ఉన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు రుణ సౌకర్యం

ప్రజాశక్తి - పొదిలి

శ్రీరామ్ ఆటో ఫైనాన్స్ ద్వారా అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు రుణ సౌకర్యం కల్పించనున్నట్లు శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ రమేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో శ్రీరామ్ గ్రీన్ ఫైనాన్స్ ఆవిష్కరించారు. భవిష్యత్తులో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అభివృద్ధిలో భాగంగా అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు ఫైనాన్సు సౌకర్యం ఇస్తున్నట్లు తెలిపారు. తమ కంపెనీ నుండి అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆడమ్స్ ఈ బైక్ షోరూం, మహీంద్రా షోరూం ఎగ్జిక్యూటివ్ అశోక్, వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 2 ఏప్రిల్ 2025

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కాంట్రాక్టు, అవుట్ సోర్స్ పద్ధతిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఏపీ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఆ సంఘం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి భిన్నంగా ఆప్కాస్ రద్దు చేస్తామని, ప్రవేట్ ఏజెన్సీకి కట్టబెట్టేందుకు మంత్రివర్గం నిర్ణయం చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి అధికారం చేపట్టిన తర్వాత కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, స్కీం కార్మికులను పూర్తి స్థాయిలో ఆపేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆప్కాస్ ద్వారా లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, ప్రధానంగా మున్సిపల్ శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల్లో పని చేసే కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి, అధికారం చేపట్టిన 9 నెలలు మాసాల కాలంలోనే ఆప్కాస్ ను రద్దు చేస్తామని ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగించే ప్రక్రియ కార్మికులను మభ్యపెట్టే చర్యగా పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు కే సామ్రాజ్యం,యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్‌లో ఉన్న కార్మికులందరికీ వయోపరిమితి 62కు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో 16 రోజులు కార్మికులు సమ్మె చేసిన కాలంలో సమ్మె ఒప్పందాలకి జీవోలు ఇవ్వాలని, ఉద్యోగ వయోపరిమితి 62 సంవత్సరాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి విజయమ్మ, యు రత్నకుమారి ,ఆర్ శ్రీనివాసరావు, కె మోహన్ రావు , బి సుబ్బారావు, బి ఎం వెంకటేశ్వర్లు, కె.వంశీ, బి.దివ్య భారతి, వై.రవి, ఏం బాబు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

చీమకుర్తి: ఆప్కాస్ రద్దు చేస్తే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ నగర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు, మండల కార్యదర్శి పి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ రద్దుచేసి కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు, దళారీ వ్యవస్థలకు అప్పజెప్పటం ద్వారా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలంలో ఒప్పందాలను ఇంతవరకు అమలు చేయలేదని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, నాయకులు పి కోటేశ్వరరావు, ఆంద్రి, పిచ్చయ్య, గోవిందు, బి ఏడుకొండలు, కార్మికులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పేదరికం లేని సమాజమే లక్ష్యం

పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

పేదరికం లేని సమాజమే తమ ప్రభుత్వ ధ్యేయమని, బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం జరుగుమల్లి మండలం, పైడిపాడులో ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా 1వ తేదీ ఉదయాన్నే పేదల తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ. 4 వేలకు పెంచామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్ళిపోయిందన్నారు. చంద్రబాబు తన పాలనా దక్షతతో ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీరుస్తూ మరో వైపు సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి టిడిపి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, పోటు శ్రీనివాస మురళీ, బత్తిన పూర్ణ, కొమ్మాలపాటి కృష్ణ, దగ్గుమాటి సుబ్బారెడ్డి, నలదల రామారావు, నరాల సోమయ్య పాల్గొన్నారు.

ఫించను పంపిణీ చేస్తున్న మంత్రి స్వామి

టంగుటూరు మండలంలోని ఎం. నిడమలూరులో పాదర్తి ముత్యాలమ్మకు కొత్తగా పెన్షన్ మంజూరు కాగా గ్రామ టీడీపీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్ పెన్షన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బాయమ్మ, మండల ఐటీడీపి అధ్యక్షులు కాకుమాని శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ వేణుగోపాల్, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో పింఛను అందచేస్తున్న ఎమ్మెల్యే బీఎన్

నాగులుప్పలపాడు: పింఛన్ భరోసా కుటుంబానికి ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చేకూరపాడు, ఉప్పుగుండూరు గ్రామాల్లో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి రోజే 95 శాతం పింఛన్ అందజేసినట్లు తెలలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు తేళ్ల మనోజ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మి వరప్రసాదు, ముప్పవరపు వీరయ్య చౌదరి, సర్పంచ్ రమేష్, కాట్రగడ్డ చంద్రబాబు, పెంట్యాల కోటి, బెల్లం శ్రీను, జాన్సన్, సుబ్బయ్య, పాల్గొన్నారు.

మెకానిక్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని మెకానిక్‌ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మిక శాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడును ఏపి టూవీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కోరారు. మంగళవారం సెక్రటేరియట్‌లో కార్మిక శాఖ అదనపు కార్యదర్శిని అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా మెకానిక్‌లు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఏపి టూవీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మ మాట్లాడుతూ మెకానిక్‌ల కోసం వెల్ఫేర్ బోర్డు కావాలని గతంలో రాజకీయ పార్టీ నేతలకు వినతిపత్రాలు అందజేశామన్నారు. బోర్డు ద్వారా ప్రతి ఒక్క మెకానిక్‌కి ప్రమాద బీమా, వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆసిఫ్ అలీ, రాష్ట్ర కోశాధికారి షేక్ జుబేర్, మంగళగిరి లోకల్ అసోసియేషన్ నుండి జిల్లా సంయుక్త కార్యదర్శి నాగరాజు, సంయుక్త కార్యదర్శి అజయ్ పాల్గొన్నారు.

టిడిపి సోషల్ మీడియాపై చర్యలు తీసుకోవాలి

పోలీసులకు వైసీపీ నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సోషల్ మీడియాలో ఐ-టిడిపి పేరుతో ఫేస్‌బుక్‌లో అనుచితంగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డితో పాటు పార్టీ నాయకులపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, మార్ఫింగ్ ఫోటోలు చేస్తుండటంపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు డిమాండ్ చేశారు. టిడిపి సోషల్ మీడియాలో జగన్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులపై చేస్తున్న దుష్ప్రచారం, అనుచిత వ్యాఖ్యలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో తగిన ఆధారాలతో ఫిర్యాదు చేశారు. అనంతరం కనకారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, కొడాలి నాని, భార్గవ రెడ్డి, ముద్రగడ పద్మనాభంలపై ఆంధ్రా ఛాయిస్ అనే పేరుతో అసభ్యంగా ఫోటోలు పెట్టి ప్రసారం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మేధావుల విభాగం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల సుధాకర్, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, రాష్ట్ర నాయకులు పాలడుగు రాజీవ్, సంతనూతలపాడు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కందుల డానియేలు, సర్పంచ్‌లు ఘట్టమనేని అశోక్, పాలేరు నాగేశ్వరరావు, నాయకులు పేరాల చెన్నకేశవులు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, తగిరిస సుబ్బారావు, యడవల్లి మోహనరావు, అత్తంటి మోహనరావు, వంశీ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకులు

ఫ్యాప్టో నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపు మేరకు ఏప్రిల్ 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర నాయకులు కె.వి.జి. కీర్తి, వై.శ్రీనివాసులు, పి.వి.సుబ్బా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన పిఆర్సి, ఐఆర్, డి.ఎ, సరెండర్ లీవ్స్, సిపిఎస్ ఉపాధ్యాయుల అరియర్స్ వంటి మొండి బకాయిల సాధన కొరకు మరియు విద్యారంగ సమస్యల సాధన కొరకు జిల్లా ఫ్యాప్టో శాఖ ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

గురుకుల రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గురుకుల విద్యాసంస్థల రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం సత్వరం విడుదల చేయాలని ప్రకాశం గురుకుల రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2018 నుంచి గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తూ రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాలని ఆ సంఘ నేతలు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ సంఘం చేపట్టిన పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా నాయకులు ఒంగోలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు వై.రంగకుమార్ మాట్లాడుతూ గురుకుల విద్యాలయల్లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఉద్యోగులకు సంబంధించి సరెండర్ లీవ్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్, మెడికల్ రియంబర్స్మెంట్, పెండింగ్ డిఏలు, 8 నెలల జీతాల బకాయిలు వంటివి ప్రభుత్వం చెల్లించవలసి ఉందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కో-ఆర్డినేటర్ డి.జయకు మెమోరాండం అందించారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు ఆమె వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు బివి రంగయ్య, టి.మహాలక్ష్మి, వి.ఆదినారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న పీడీ నారాయణ

పేదల సంక్షేమానికి కృషి

డిఆర్‌డిఎ పీడీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి వుందని డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ టి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా ఒంగోలు డివిజన్ పరిధిలో పలువురు పెన్షనర్లకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు, మూడు రోజులు పండుగ శెలవులు అయినప్పటికీ లబ్ధిదారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ఒకటవ తేదీనే పెన్షనర్లకు డబ్బు అందేలా చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-దర్శి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కరెంట్ చార్జీల భారం తగ్గిస్తా మని హామీ ఇచ్చిన తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత తగ్గించకపోగా ట్రూప్ చార్జీలు, సర్దుబాటు చార్జీ లు పేరుతో ప్రజల మీద రూ.వేల కోట్లు భారాలు మోపు తోందని సిపిఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వ రరావు ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసన గా సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ ఎఇ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ధర్నాకు కెవి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెకి ఒప్పందంపై అవినీతి జరిగిందని, యూనిట్ కరెంట్ ధర రూ.1.99 పైసలు ఉంటే రూ.2.49 పైసల కొనుగోలుకు ఎలా ఒప్పందం చేసుకుందని, జగన్మోహన్‌రెడ్డికి అదానీ కంపెనీ రూ.1757 కోట్లు ముడుపులు ఇచ్చిందని విమర్శలు చేసిన టిడిపి ఒప్పందం రద్దు చేసుకోకపోగా విచారణ కూడా చెయ్యటంలేదని అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే వెంటనే పగలగొట్టమని పిలుపునిచ్చిన లోకేష్, హైకోర్టులో పిల్ వేసిన సోమిరెడ్డి ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగిస్తామని అంటున్నారని గుర్తు చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని కోరారు. విద్యుత్ సంస్థలు నష్టాలు నడుస్తున్నాయి కాబట్టి రెండు సార్లుగా సర్దుబాటు చార్జీలు వేస్తామంటున్నారని అన్నారు. ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, గర్నెపూడి జాన్‌సామ్యేల్, బి అంజిబాబు, ఎస్‌కె కాలేభాషా పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై సిపిఎం కార్యకర్తల నిరసన దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఫ్యాప్టో జోనల్ కన్వీనర్ దద్దాల శ్రీనివాసులు యాదవ్ కోరారు. స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగమైన 12వ పిఆర్సిని అమలు చేయాలని, డిఏ బకాయిలు విడుదల చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల పెన్షన్ అమలు చేయాలని, సరెండర్ లీవుల బకాయిలు విడుదల చేయాలని, కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం ఒంగోలు కలెక్టరేట్ వద్ద బుధవారం జరిగే నిరసనకు ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కో కన్వీనర్ టి రమణారెడ్డి, డి తిరుపతిరెడ్డి, పి రాజకుమార్, ఎం రాము, బి మల్లికార్జునరెడ్డి, బి వెంకటేశ్వరరెడ్డి, ఎస్ మురళీమోహన్, ఐ వెంకటేశ్వర్లు, పి నరసింహ, కె బాలకృష్ణ, కె వెంకటేశ్వర్లు, ఎస్‌కె జిలాని, ఎం బ్రహ్మయ్య, టి సుబ్బారెడ్డి, జి ప్రసన్నకుమార్, ఎ హజరత్‌రెడ్డి, కెవి సుబ్బయ్య, పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

దర్శి : స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో సభ్య సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ నూతన పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుదల చేయాలని, కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ చేయాలని, ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెవిజి కీర్తి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి జనార్ధన్‌రెడ్డి, బి వెంకటరావు, రంగస్వామి, టి శీను, వి బాలనాయక్, కె వెంకటేశ్వర్లు, బి శ్రీనివాసులు, పి నజీర్, కె రవీంద్రరావు, కె తేజ, కె నాగరాజు, సందు వెంకటేశ్వర్లు, మస్తాన్‌వలి, బి రంగారావు పాల్గొన్నారు.

సమస్యలపై మాట్లాడుతున్న నాయకులు

దూబగుంటకు ట్రిపుల్ ఐటి వచ్చేనా?

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనిగిరి ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం త్రిబుల్ ఐటీ కళాశాలను మంజూరు చేశారు. పామూరు, సిఎస్ పురం వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రోడ్ ప్రక్కనే కళాశాల నిర్మాణానికి అవసరమైన 208 ఎకరాల స్థలాన్ని సేకరించారు. ప్రస్తుతం ఈ రోడ్డును మైదుకూరు, సింగరాయకొండ జాతీయ రహదారిగా మార్చారు. కళాశాల నిర్మాణం కోసం రూ.1100 కోట్ల నిధులు అప్పట్లో కేటాయించారు. 2018 ఆగష్టు 7న స్వయంగా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన శిలాఫలకం వేశారు. 2019ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడంతో త్రిబుల్ ఐటీ కళాశాల నిర్మాణంపై నీలి నీడలు అలముకున్నాయి. బల్లిపల్లి వద్ద కళాశాల ఏర్పాటు చేస్తామంటూ అక్కడ 239.73 ఎకరాల భూమిని సేకరించి వైసీపీ పాలనలో స్థలాన్ని మార్చారు. కానీ వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రస్తుతం త్రిబుల్ ఐటీ తరగతులను ఒంగోలులో నిర్వహిస్తున్నారు.

శాసన సభలో చంద్రబాబు ప్రకటనతో చిగురించిన ఆశలు

ఇటీవల శాసన సభ సమావేశాల్లో కనిగిరి ప్రాంతంలో నిర్మించాల్సిన త్రిబుల్ ఐటి కళాశాల గురించి చంద్రబాబు ప్రస్తావించడంతో కళాశాల నిర్మాణంపై ఈ ప్రాంత ప్రజలలో ఆశలు చిగురించాయి.

దూబగుంట, బల్లిపల్లి రెండింటిలో ఎక్కడ?

శాసన సభలో చంద్రబాబు ప్రకటనతో త్రిబుల్ ఐటి కళాశాలపై కదలిక వచ్చింది. అయితే దూబగుంట వద్ద నిర్మిస్తారా, లేక బల్లిపల్లి వద్దనా లేక మరో ప్రాంతం తరలిస్తారా? అనే దానిపై చర్చ జరుగుతున్నది. గతంలో చంద్రబాబు శిలాఫలకం వేశారు. కాబట్టి అదే ప్రాంతంలో కళాశాల నిర్మిస్తారనే ఆశాబావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మరళా ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి పది నెలలైనా శాసన సభలో ప్రకటన అయితే చేశారు కానీ నిధులు కేటాయించ లేదు. మరి ఈ కళాశాల ప్రకటనలకే పరిమితం అవుతుందేమోననే సందేహం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

త్రిబుల్ ఐటీ భూమి పూజ చేస్తున్న చంద్రబాబు (ఫైల్)

దూబగుంట వద్ద నిర్మిస్తేనే అభివృద్ధి

షేక్ నాగూర్

దూబగుంట వద్ద ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మండలం లోని కోవిలంపాడు గ్రామానికి చెందిన ఎజెయు స్పైసీస్ అండ్ మసాలా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ నాగూర్ సాహెబ్ పేర్కొన్నారు.

శిలాఫలకం వేసిన చోటే నిర్మించాలి

కె మాల్యాద్రి

ముఖ్యమంత్రి చంద్రబాబు శిలాఫలకం వేసిన చోటనే త్రిబుల్ ఐటీ కళాశాల నిర్మించి వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె మాల్యాద్రి కోరారు. గతంలో సిఎం చంద్రబాబు దూబగుంట వద్ద శిలాఫలకం వేశారని, ప్రస్తుతం ఆయనే ముఖ్యమంత్రిగా ఉన్నందున ఆలస్యం చేయకుండా త్రిబుల్ ఐటీ కళాశాలను దూబగుంట వద్ద నిర్మించాలని కోరారు.

చంద్రబాబును కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి అభివృద్ధిపై చంద్రబాబుకు వినతి

ప్రజాశక్తి-దర్శి

బాపట్ల జిల్లా చినగంజాం మండలం గొల్లపాలెంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ప్రజావేదికకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. దర్శి సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆమె వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమల్లో భాగంగా అన్న కాంటీన్ ఏర్పాటు, రోడ్ల విస్తరణ పనులు, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళ్ళడం తదితర అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వివరించారు. దొనకొండలో సోలార్ పార్క్ ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

మాట్లాడుతున్న జెడి డాక్టర్ కె బేబిరాణి

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె బేబీరాణి కొనకనమిట్ల పశువైద్యశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రాయితీపై ప్రభుత్వం ఇస్తున్న గడ్డి జొన్నల పంపిణీలో మాట్లాడుతూ వేసవిలో పశువులకి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. పశువైద్యశాల్లో ఒక నీటి తొట్టిని అమర్చి దానిలో నీళ్లు ఉంచే సౌకర్యం చేశారు. బాగలేని పశువులు పశువైద్యశాలకు వైద్యం కొరకు వచ్చినప్పుడు వాటికి దాహార్తిని తీర్చే ఏర్పాటు చేశారు. ఈ వేసవికాలంలో ఇటువంటి సదుపాయం కల్పించాలని, అన్ని పశువైద్యశాలలోని డాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

మంత్రిగారూ నీటి సమస్య పరిష్కరించరూ.?

ప్రజాశక్తి - పీసీపల్లి

మండలోని నీటి సమస్య పరిష్కరించాలని మంత్రిని ప్రజలు కోరుతున్నారు. దశాబ్దాలుగా వానలు లేక చెరువులు నిండక వ్యవసాయం చేయలేక భూములు వదిలి వలస వెళ్లారు. అందువల్లనే దివాకరపురం సమీపంలో 500 ఎకరాల భూమి బీడుగా ఉంది. మండలంలో వేల ఎకరాల భూమికి నీటి సౌకర్యం లేక బీడుగా మారింది. గతంలో వేల ఎకరాల్లో బత్తాయి, నిమ్మ, మామిడి వంటి పండ్ల తోటలు ఉండేవి. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటడంతో వందల ఎకరాల్లో తగ్గాయి. ప్రతి గ్రామం నుంచి పదిమంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి 2011లో రూ.8 కోట్లతో పాలేరు నదిపై పాలేటిపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించారు. 13ఏళ్ల క్రితం రిజర్వాయర్ పనులు పూర్తయినప్పటికీ కాలువలు ఏర్పాటు చేయలేదు. దీంతో రిజర్వాయర్లో నీరు ఉండి కూడా కాలువలు లేకపోవడంతో పిసిపల్లి, కనిగిరి మండలంలో 2వేల ఎకరాల్లో వరి సాగు చేయలేదు. రిజర్వాయర్ అసంపూర్ణంగా ఆగిపోయింది. గుంటూరు, విజయవాడ, హైదరాబాదు తోపాటు బెంగళూరు, చెన్నై, విదేశాల్లో కూలి పనులకు పలసలు వెళ్లారు. దీంతో ప్రస్తుతం వృద్దులు, చిన్నపిల్లలు మాత్రమే ఇళ్ల వద్ద ఉన్నారు. వీరందరూ సంక్రాంతి పండుగకో లేదా ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాలకు వస్తే కోలా హలంగా ఉంటుంది. తాగు, సాగు నీటిని ఇచ్చేందుకు మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చి వలసలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

పెన్షనర్ల హక్కులు హరించడం మానుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-దర్శి

కేంద్ర ప్రభుత్వం ఉభయ సభల్లో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రమాదకరమని, దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వరరెడ్డి, వై కోటిరెడ్డి, తిరుపతిస్వాములు కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందితే అమలు అవుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కోట్లాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హక్కులను హరిస్తుందన్నారు. ఈ పెన్షన్ సవరణ బిల్లును నేరుగా పార్లమెంట్లో ప్రవేశ పెడితే తీవ్ర వ్యతిరేకత వస్తుందని భయంతో ఆర్థిక బిల్లులో చూపించి పాస్ చేసుకోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికే ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తూ పార్లమెంట్‌ను బహిస్కరించాయని అన్నారు. పార్లమెంట్‌లో ఎంపిల జీత భత్యాలు 24శాతం పెంచుకుని, పెన్షనర్ల హక్కులు మాత్రం హరించడం శోచనీయమని అన్నారు. సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ అమలులోకి వచ్చినరోజు 1972 జూన్ 1 నుండి అమలు చేయడం చూస్తుంటే ఇది దారుణమైన బిల్లు అని అన్నారు.

ఆశాలకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న డాక్టర్ బాలయ్య

ఆశాలకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 25మంది ఆశా కార్యకర్తలకు ఏకరూప దుస్తులను డాక్టర్ ఎస్పీ బాలయ్య, కె సురేఖ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ క్రింద 12 మంది ఆశా, ఎఎన్ఎంలకు ప్రోత్సాహ నగదు మంజూరైందని అన్నారు. కార్యక్రమంలో గొట్లగట్టు వైద్యాధికారి వి నరేంద్ర, పిహెచ్ఎన్ శైలజ, సూపర్‌వైజర్ ప్రతాప్ రెడ్డి, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వైద్యాధికారి ఎస్పీ బాలయ్య కుమార్తె డాక్టర్ ఎన్ ప్రియదర్శిని ఎంబిబిఎస్ పూర్తయిన సందర్భంగా సన్మానించారు.

స్వీట్లు అందజేస్తున్న దృశ్యం

స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక ఎఎ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా మంగళవారం ఉగాది పచ్చడి, మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి మాట్లాడుతూ 34ఏళ్ల తరువాత ఉగాది, రంజాన్ పండుగలు 30, 31తేదిల్లో వరుసగా వచ్చాయని అన్నారు. ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్‌జికె మస్తాన్ ఉగాది విశిష్టతపై అవగాహన కల్పించారు. రంజాన్ పండుగ ప్రాధాన్యత గురించి ఉపాధ్యాయులు రహీమ్ తెలిపారు. అన్ని మతాలు సమానమన్న భావనను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు చాటి చెప్పారు. కార్యక్రమంలో పాత్రికేయులు పివి కొండయ్య, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లలు ఏర్పాటు చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి-అద్దంకి : పాదచారులు, వద్ధుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని శ్రీనగర్ రెండవ లైన్‌లో మూడు,విఎన్ ఎస్ అపార్ట్‌మెంట్ వద్ద ఒకటి, నాగులపాడు రోడ్డులో ఒకటి కలిపి మొత్తం 5 బల్లలు ఏర్పాటు చేశారు. బల్లల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించిన మెడికల్ అసోసియేషన్ కమిటీకి, వెలనాటి మారుతీ శ్రీనివాసరావు, బోడెంపూడి బ్రదర్స్, చుండూరి శంభయ్యకు రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ చంద్రమౌళి, నర్రా శ్రీలక్ష్మి, జాగర్ల మూడి శివకుమారి, చిన్ని కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన రామ్మూర్తి

ప్రజాశక్తి బాపట్ల : బాపట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బండి రామ్మూర్తి జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరావు సమక్షంలో గుంటూరు జనసేన పార్టీ కార్యాలయంలో రామ్మూర్తి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, విన్నకోట సురేష్, కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకష్ణ, పట్టణ నాయకులు కారుమూరి అంజనేష్, దాసరి వినోద్, తిరుమలశెట్టి సాగర్, పెద్ది నాగు, బుల్లియ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- భట్టిప్రోలు : ఈ ఏడాది జనవరి నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన టిఎం.రావు ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.డయానా, ఎం. తిరుపతమ్మ జిల్లా విద్యాశాఖ అధికారి ఏర్పాటు చేసిన విహారయాత్రకు ఎంపికయ్యారు. గత నెల 27న జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులతో కలిసి తిరుపతిలోని రీజనల్ సైన్స్ సెంటర్, జూ పార్క్, చెన్నై లోని సైన్సు టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించి పలు విషయాలను అవగాహన చేసుకున్నారు. విహారయాత్ర ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా ఆ విద్యార్థులు, సైన్స్ గైడ్ ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మను పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరావు, హెచ్ఎం రామ కోటేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ సుగుణ కుమారి మంగళవారం అభినందించారు.

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి - రేపల్లె : పాస్టర్ ప్రవీణ్ పగడాల మతికి సంతాపం తెలియజేస్తూ, ఆయన మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ రేపల్లె పట్టణంలో ఎఇఎల్‌సి టౌన్ చర్చి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెలికేట్ జి. ప్రశాంత్ కుమార్, ట్రెజరర్ అజయ్ చర్చి పాస్టర్ పుట్ట అబ్రహం మాట్లాడుతూ గత నెల 24న పాస్టర్ ప్రవీణ్ మతి తెలుగు రాష్ట్రాల ప్రజల హదయాలను గాయపరిచినట్లు తెలిపారు. ఆయన మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో క్రైస్తవ మైనారిటీలకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి- పంగులూరు

పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండల పరిధిలోని భగవాన్ రాజుపాలెం దళిత కాలనీలో లబ్ధిదారులకు మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా దాన్ని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షను అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొలుత గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సుమంత్, పంచాయతీరాజ్ ఎఒ హనుమంతరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివయ్య, విద్యుత్ ఇఇ మస్తాన్ రావు, ఎఇ గోరంట్ల అనీల్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు చింతల సహదేవుడు, కుక్కపల్లి ఏడుకొండలు, మాజీ జడ్‌పిటిసి కరి వెంకట సుబ్బారావు, గొట్టిపాటి కాజా స్వామి, మురకొండ సుబ్బారావు, గొల్లపూడి ఆంజనేయులు, జాగర్లమూడి భాను ప్రకాష్, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, అమర్తపూడి ఏసోబు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, వలపర్ల సుబ్బారావు, గరిమిడి జగన్మోహన్‌రావు, నార్ని శ్రీకాంత్, నార్ని సుబ్బారావు, పెడవల్లి అశోక్, బొప్పూడి నాగేశ్వరరావు, వెంకట్రావు, మాగులూరి రమేష్‌పాల్గొన్నారు.

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

చీరాల : రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతి లబ్ధిదారుడికి రూ.4 వేల వంతున పింఛను అందజేస్తున్నట్లు తెలిపారు. చీరాల నియోజకవర్గంలోని గవినివారిపాలెం గ్రామం, చీరాల పట్టణం 18,19 వార్డులు, చీరాల మండలం రామకష్ణాపురం తదితర ప్రాంతాల్లోని లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారులు ఇంటి వద్దనే పెన్షను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, మున్సిపల్ డిఒ రఘురాం కౌన్సిలర్లు ఉల్లిపాయల సుబ్బయ్య, మించాల సాంబశివరావు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం : పేదల సేవలో కూటమి ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. మండల పరిధిలోని మసీదు సెంటర్, పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పెన్షన్లను నిష్పక్షపాతంగా అందజేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో 25 మండలాలు ఉన్నట్లు తెలిపారు. చీరాల నియోజకవర్గంలో రూ.12.75 కోట్లు పింఛను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రెటరీ తాటి మాల్యాద్రిరావు, టిడిపి నాయకులు ఆవుల అశోక్ కుమార్, కొత్త నాగరాజు, పెరిసెట్ల బాలచంద్ర, బొగ్గుల పార్థసారథి, గుత్తి ఆంజనేయులు, ఏరాస బసవేశ్వరరావు లింగమూర్తి, ఆర్కే నాయుడు పాల్గొన్నారు

కొల్లూరు : మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో లబ్ధిదారులకు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మైనేని మురళీకష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్, ప్రసాద్, ఎంపిడిఒ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, సంఘం డెయిరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, మహేష్, సుంకర రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

సమస్యలు పరిష్కరించాలని సిఎంకు ఎమ్మెల్యే ఏలూరి వినతి

ప్రజాశక్తి-చిన్నగంజాం, వేటపాలెం

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. చిన్నగంజాంలోని పురాతమైన భావనారాయణ స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉందని,భక్తుల అభ్యర్థన మేరకు ఈ గుడిని అభివద్ధి చేయాలని కోరారు. మోటుపల్లిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉందని, ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పెద్దగంజాం పంచాయతీ అభివద్ధిలో తీవ్ర వెనుకబాటు గురైందని, ఆ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి సుమారు రూ.12.11 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పెద్దగంజాం, చిన్నగంజాం మధ్య వారధి నిర్మించారని, ఆ బ్రిడ్జ్ రెండు వైపులా పెద్దగంజాం నుంచి- రాజు బంగారుపాలెంకు వయా రొంపేరు వాగు మీదుగా బిటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకూ కోటి రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణం, ఎన్‌టిఆర్ వారధి నుంచి (చీరాల-ఒంగోలు హైవే) హైవే వరకూ మూడు కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. చిన్నగంజాం మండల పరిధిలో గోనసపూడి, చిన్నగంజాం, చింతగుంపలి, నీలాయపాలెం, మోటుపల్లి గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. మోటుపల్లి, పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం పర్యాటకంగా తీర్చిదిద్దాలని కోరారు. గుంటూరు నుంచి నాగులుప్పలపాడు (వయా పెదనందిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా) ఓల్డ్ మద్రాస్ రోడ్డును నేషనల్ హైవేగా మార్చాలని కోరారు. బాపట్ల నుంచి కొమ్మలపాడు వరకూ నూతన హైవే వయా చెరుకూరు, పర్చూరు,యద్దనపూడి , మార్టూరు, బల్లికురవ మీదుగా నిర్మించాలని ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు.

బీచ్‌లో సందడి చేస్తున్న పర్యటకులు

పర్యాటకులతో పోటెత్తిన సూర్యలంక బీచ్

ప్రజాశక్తి-బాపట్ల

సూర్యలంక బీచ్‌కు మంగళవారం పర్యాటకులు పోటెత్తారు. దీంతో బీచ్‌లో సందడి వాతారణం నెలకొంది. సోమవారం రంజాన్ పండుగ కావడంతో సముద్ర స్నానాల కోసం ముస్లింలు పెద్ద సంఖ్యలో బీచ్ వద్దకు వచ్చారు. బాపట్ల నుంచి సూర్యలంక తీరం వరకూ పర్యాటకులతోరోడ్లన్నీ నిండిపోయాయి. రహదారి వెంబడి హోటళ్లు, రెస్టారెంట్లు పర్యాటకులతో కిటకిటలాడాయి. ఆదర్శనగర్ నుంచి సూర్యలంక తీరం వరకూ రోడ్డుకు రెండు వైపులా ఉన్న చెట్ల కింద పర్యాటకులు సేద తీరారు. అక్కడే వంట వార్పు చేసుకొని భోజనాలు ఆరగించారు. బీచ్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మెరైన్ సిఐ లక్ష్మారెడ్డి ,ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి- మేదరమెట్ల

కోరిశపాడు మండలం మేదరమెట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి సివిల్ అడిషనల్ జడ్జి శ్రావణి విద్యార్థులకు వివిధ రకాల చట్టాల గురించి అవగాహన కల్పించారు.పోక్సో చట్టం గురించి బాలికలకు వివరించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు శ్రీనివాస్, ప్రకాష్, రమణయ్య, ఎఎస్ఐ మహమ్మద్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి. అంజయ్య, సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రావణి

పర్చూరు నియోజకవర్గానికి సిఎం వరాలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నియోజక వర్గంలో షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్ఎస్‌పి కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ.9.10 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్‌కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్,ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు-కారంచేడు- ఇంకొల్లు-చినగంజాంలో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సిఎం తెలిపారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

మంత్రి గొట్టిపాటిని అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

సిఎంకు స్వాగతం పలుకుతున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య

సిఎంకు పుష్పం అందజేస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

ప్రజా వేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సిఎంకు స్వాగతం పలుకుతున్న డాక్టర్ నూకసాని బాలాజీ

సిఎంకు స్వాగతం పలుకుతున్న జిల్లా ప్రత్యేక అధికారి

వికలాంగుడికి బైకు అందజేస్తున్న సిఎం చంద్రబాబు

చంద్రబాబుకు పుష్పం అందజేస్తున్న ఎస్‌పి తుషార్ డూడి

విద్యార్థులను అభినందిస్తున్న సిస్టర్ ఎల్సీ టామ్

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - నగరం

హర్యానా లోని కురుక్షేత్రంలో గత నెల 24 నుంచి 28 వరకూ జాతీయస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నగరంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు పి. యుగేంధర్ రెడ్డి, పి.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల యేసు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఎల్సీ టామ్ మాట్లాడుతూ తమ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో ప్రతిభా పాటవాలు చూపటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాల యేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సజీవ, వ్యాయామ ఉపాధ్యాయుడు వై.గోపి, సెక్రటరీ షేక్ మీరావలి , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'పది' పరీక్షలు

సోషల్ పరీక్షకు 43 మంది గైర్హాజరు

ప్రజాశక్తి- చెరుకుపల్లి

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు మంగళవారం సోషల్ పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షకు మొత్తం 631 మంది విద్యార్థులకు గాను 588 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒ లాజర్ తెలిపారు. చెరుకుపల్లి హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 168 మంది విద్యార్థులకు గాను 164 మంది హాజరయ్యారు. గుల్లపల్లి హైస్కూల్‌లో 157 మంది గాను 147 మంది, కావూరు ప్రభుత్వ పాఠశాలలో 145 మంది విద్యార్థులకు గాను 124 మంది, గూడవల్లి వనజ చంద్ర పబ్లిక్ స్కూల్‌లో 160 మంది విద్యార్థులకు గాను 153 మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. చెరుకుపల్లి ఎస్ఐ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

కాలువ పనులను పరిశీలిస్తున్న మూర్తి, రైతులు

కాలువ ఆధునీకరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి- చెరుకుపల్లి

పంట కాలువలు, మురుగు కాలువల ఆధునీకరణ ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు, మురుగు నీరుపారుదలకు నిధులు కేటాయిస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ఎంఆర్‌కె.మూర్తి తెలిపారు. మండల పరిధిలోని కావూరు ఓల్డ్ కోర్స్ డ్రైన్ ఆధునీకరణ పనులను మంగళవారం పరిశీలించారు. ఓల్డ్ కోర్స్ డ్రైన్‌లో పూడిక పేరుకు పోవడం వల్ల మురుగునీరు ముందు పోవడం లేదని తెలిపారు. కాలువలో పూడిక తీసి రెండు కిలోమీటర్ల పొడువునా అభివద్ధి చేసేందుకు రూ. 11 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పనులను వెంటనే పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ నాటికి కాలువను ఆధునీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవాడ సాగునీటి సంఘం అధ్యక్షులు కొడాలి సత్యనారాయణ, ఆరుంబాక సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సుఖవాసి వాసు, సభ్యులు తుమ్మల శ్రీకాంత్ , గొట్టిపాటి వీరయ్య చౌదరి, గడ్డిపాటి వెంకటకష్ణ, పిట్టు కనక రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలుగా ఏర్పడిన విద్యార్థినీ, విద్యార్థులు

స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలు ఏర్పాటు

ప్రజాశక్తి- పంగులూరు

పంగులూరు మండలం కొండ మంజులూరు గ్రామంలోని రావుల జానకిరామయ్య పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను స్కౌట్స్ అండ్ గైడ్స్ బందాలుగా మంగళవారం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంచాలకుల ఉత్తర్వుల అనుసరించి ఈ బందాలు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. బాలుర స్కౌట్స్ బందానికి 'స్టెల్లార్ స్కౌట్ యూనిట్'గా, బాలికల బందానికి 'ఎలైట్ గైడ్స్ కంపెనీ'గా నామకరణం చేసినట్లు ఆమె చెప్పారు. బాలుర యూనిట్ కు స్కౌట్ మాస్టర్‌గా పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎం. వేణు, బాలికల యూనిట్‌కు గైడ్ కెప్టెన్‌గా క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ఎన్. అనురాధ వ్యవహరిస్తారని చెప్పారు. స్కౌట్ బందాలు రాబోవు కాలంలో అవసరమైన సందర్భాల్లో సమాజానికి తమ సేవలను అందిస్తూ సేవా భావాన్ని సమాజంలో పెంపొందించేందుకు కషిచేస్తారని ప్రధానోపాధ్యాయురాలు అనిత తెలిపారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

'సెయింట్ ఆన్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వేటపాలెం

క్యాడ్సీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ఆ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 12 నుంచి విధులలో చేరనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఇసిసి విభాగం నుంచి ఐదుగురు, సిఎస్ఇ విభాగం నుంచి 5గురు, సైబర్ సెక్యూరిటీ విభాగం నుంచి ఐదుగురు, ఎఐఎంఎల్ విభాగం నుంచి ముగ్గురు, డేటా సైన్స్ విభాగం నుంచి ఇద్దరు విద్యార్థులు ఉద్యో గాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి ఎన్.పూర్ణ చంద్రరావు, ఇ సిఇ విభాగాధిపతి డి. రాజేంద్ర ప్రసాద్, సిఎస్ఇ విభాగాధిపతి పి.హరిణి, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ఎం. రమేష్. ఎఐఎంల్ విభా గాధిపతి సి. హెచ్చ్యకిషన్, డైటా సైన్స్ విభాగాధిపతి కె. సుబ్బారావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ రమణ మూర్తి అభినందనలు తెలిపారు.